## విషయాలు

ముందుమాట.... 2

నాణ్యతా విధానం.... 3

యస్ బ్యాంకు శాఖల విశిష్ట లక్షణాలు .... 3

శాఖలలో ఖాతాదారుల సేవ .... 3

నేరుగా బ్యాంకు లావాదేవీలు జరిపే మార్గాలైన 'యస్ టచ్' లక్షణాలు.... 4

వినియోగదారులు - బ్యాంకు వారికి సంబంధాలుండే సాధారణ విషయాలు.... 6

మీ వినియోగదారుల మార్గదర్శకాలు తెలుసుకోండి .... 9

శాశ్వత ఆదేశాలు & ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలు.... 10

ఒక సురక్షితమైన బ్యాంకింగు కోసం మంచి వినియోగదారుల అలవాట్లు.... 12

ఫిర్యాదుల నివారణ .... 15

## ముందుమాట

యస్ బ్యాంకు వద్ద, మేము ఎప్పుడూ భారతదేశం ఎక్కువ శాఖలు, తక్కువ సేవలు గల బ్యాంకింగు వ్యవస్థతో ఇబ్బంది పడుతోందని నమ్ముతాము. ఈ నమ్మకం, సేవల నాణ్యత విషయంలో అత్యున్నత బ్యాంకుని భారతీయ వినియోగదారులకు అందించాలని, మరియూ మన దేశంలోనూ మరియు ప్రపంచంలోనూ సేవల ఔన్నత్యంలో ఒక ప్రమాణాన్ని ఏర్పరచాలనే మా కలను నిజం చేసుకోవటానికి ప్రేరణనిస్తుంది.

యస్ బ్యాంకు వద్ద, సామాజిక ఆర్థిక లక్ష్యాలను సాధించటానికి బాధ్యత గల బ్యాంకింగు వ్యవస్థ ఉండాలని, మరియూ ఈ క్రమంలో మరింతమంది వినియోగదారులను ఇందులో భాగస్వాములను చేయాలని మేము బలంగా నమ్ముతాము. అత్యున్నత బ్యాంకింగు అనుభవాలను అందించాలంటే మొదటిగా వినియోగదారుల సంతృప్తి చాలా ముఖ్యమైనది.

యస్ బ్యాంకు సిటిజన్ ఛార్టర్ భావన, పైన పేర్కొన్న అవసరాలను తీర్చటానికీ మరియూ ఈ పత్రం రూపొందించటానికి ప్రధాన పరికరంగా పరిగణించబడుతుంది. ఈ పత్రం వినియోగదారులను సంప్రదించి, వినియోగదారులకు సంతృప్తికర సేవలందించే దిశగా యస్ బ్యాంకు యొక్క నిబద్ధతను ప్రస్ఫుటం చేస్తూ, బ్యాంకు అధికారులు, సిబ్బంది బాధ్యతలకూ, జవాబుదారీతనానికీ హామీ ఇస్తుంది. వినియోగదారుల కోసం ఈ అధికార పత్రం ఇబ్బందులను తగ్గించే పద్ధతుల పట్ల మా నిబద్ధతనూ మరియు బాధ్యతలను మాత్రమే కాకుండా వినియోగదారుడు, బ్యాంకు మధ్య సంబంధాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని వినియోగదారులకు కల్పించే ధర్మాన్ని ప్రత్యేకించి తెలియచేస్తుంది.

ఈ అధికారపత్రం, మంచి బ్యాంకింగు అలవాట్లను ప్రోత్సహించడంతో పాటు వినియోగదారుల సేవలకు సంబంధించిన విభిన్న కార్యకలాపాలపై సమాచారాన్నిస్తుంది.

మేము, మా సేవా ప్రమాణాలు మెరుగు పరుచుకోవడానికి నిరంతరం కష్టపడుతుంటాం. ఇంకా వినియోగదారులకి మేమందించే సేవలను మదింపు చేయటానికి, మెరుగు పరచటానికి, విస్తృతం చేయటానికై వివిధ సెమినార్లు, వినియోగదారుల సమావేశాలు మొదలైన వాటి ద్వారా మా క్లయింట్లతో తరచుగా చర్చలు జరుపుతూనే ఉంటాము. అయితే మా వినియోగదారులందరూ బ్యాంకు ద్వారా లభించే విభిన్న సేవలను గురించి వారి అనుభవాలను మాకు తెలియచేయటాన్ని మేము ప్రోత్సహిస్తాము. ఈ అధికార పత్రాన్ని రాబోయే సంవత్సరాలలో మరిన్ని ప్రాంతీయ భాషలలో తీసుకుని రావాలనేది మా ఉద్దేశం.

ప్రాంతం: __________ తేదీ: ___________

ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**గమనిక**

ఈ కరపత్రంలో ఇచ్చిన సమాచారం _______________, ఇది సవరించబడవచ్చు/మార్చబడవచ్చు. దీనిని హక్కులను మరియు బాధ్యతలనూ కల్పించే చట్టపరమైన పత్రంగా పరిగణించరాదు. ఇది వినియోగదారుడు మరియు బ్యాంకరుకు మధ్య సంబంధాలను పెంచడానికి ఉపయోగపడుతుంది.

ఈ కరపత్రంలో బ్యాంకు వారందించే విభిన్న సేవలు/సౌకర్యాల ప్రయోజనాలు మరియు ఉపయోగాల గురించి కీలక సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరిన్ని వివరాలు/సమాచారం కొరకు మీరు మా వెబ్‌సైట్ www.yesbank.in ని దర్శించండి లేదా మా శాఖలను దర్శించండి/వ్రాయండి/ఫోను చేయండి.

**నాణ్యతా విధానం**

*"కార్యవాహక నైపుణ్యం, వినూత్నం, **అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు అత్యుత్తమ వ్యవస్థలు మరియు ప్రక్రియల ద్వారా ఉత్తమమైన సేవల అనుభవంతో ఇండియాలో ప్రపంచ స్థాయి ఉత్తమ నాణ్యత గల బ్యాంకుగా ఎదగడానికి యస్ బ్యాంకు పరితపిస్తుంది."***

లక్ష్యాలు –

- అధిక స్థాయి సంతృప్తికి హామీ, మరియు వినియోగదారుల నుండి ఫిర్యాదుల శాతాన్ని తగ్గించడం
- నిర్ణయించిన ప్రమాణాలకి, విధేయతలకి & ప్రక్రియలలో దోషాలు అతి తక్కువగా ఉండేటట్టు కట్టుబడి ఉండటానికి హామీ
- సమర్థత గల వ్యక్తులను ఉద్యోగాలకి తీసుకోవటం, కోరుకున్న స్థాయిలో పనిచేయడానికై నిరంతరాయంగా శిక్షణ
- వినియోదారులు మరియు ఉద్యోగుల నుండి వచ్చే ఫీడ్ బ్యాక్‌పై ఆధారపడి మార్పులకు సానుకూలంగా ఉంటామని హామీ

**యస్ బ్యాంకు శాఖల విశిష్ట లక్షణాలు**

- విచారణలు/సేవల విజ్ఞప్తులకు మరియు ఎల్లప్పుడూ అత్యున్నత సేవల అనుభవాలను అందించటానికి అన్ని శాఖలలోనూ విడిగా '**మీకోసం యస్**' కౌంటర్ ఉంటుంది
- అన్ని రకాల మదుపు పథకాలకు (అంటే వ్యక్తిగత స్థాయిలో తెరచిన ఖాతా) నామనిర్దేశన సౌకర్యం కల్పిస్తోంది
- విభిన్న మదుపు పథకాలు/సేవల యొక్క వివరాలను సమయానుకూలంగా అందచేయటం
- వినియోగదారులందరికీ నామమాత్రపు రుసుములతో ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు అందించటంతోపాటు పెద్దవారికి, పెన్షను తీసుకునేవారికి, ఆడవారికి, ఇంకా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల శాఖల పరిధిలోని వ్యక్తులకు అదనపు ప్రయోజనాలు కల్పించటం.
- దూర ప్రాంతాలలో చెల్లించబడే (అనేక నగరాల చెక్కు పుస్తకం), ఏ శాఖలోనైనా లావాదేవీలు జరిపే అవకాశం, ఎస్.ఎం.ఎస్.లు, ఈ మెయిల్‌ల ద్వారా అప్రమత్తం చేయటం, ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలు/స్థాయీ సూచనలు, ఉపయోగించిన బిల్లు చెల్లింపులు, ఇంటర్నెట్, మొబైల్ ద్వారా లావాదేవీలు మొదలైనవి ప్రాథమికమైన విశిష్ట బ్యాంకింగు సేవలలో ఉన్నాయి.
- జమ చేయటానికి విభిన్నమైన ఎంపికలను అందిస్తోంది. డిమాండ్ డ్రాఫ్టులు, పే ఆర్డర్లు, RTGS, NEFT మొదలైనవి.
- శాఖ పని వేళలను, శాఖల బయటి వైపున ప్రదర్శించటం
- చెక్కులు వేసే పెట్టెలపైన వాటిని సేకరించే ఖచ్చితమైన సమయాన్ని ప్రదర్శిస్తారు
- కాలానుగుణంగా విభిన్న మదుపు పథకాలు వడ్డీ రేట్లను ప్రదర్శించటం
- విభిన్న ప్రాథమిక బ్యాంకింగు సేవలు మరియు ఇతర వసూళ్లు, చెల్లింపులు, ఇంకా బ్యాంకు ద్వారా అందించే ఇతర సేవలకు వసూలు చేసే ధరల ప్రణాళికను ప్రదర్శించటం
- ఫిర్యాదులు/సూచనల పెట్టెని అందుబాటులో ఉంచటంతో పాటు, మా సేవలను స్థిరంగా మెరుగుపరచుకోవటానికై మీ ఫీడ్ బ్యాక్‌ని మేము ప్రోత్సహిస్తాము
- వినియోగదారుల ఇబ్బందులు/ఫిర్యాదులను పరిశీలించే ప్రాంతీయ/ప్రధాన కార్యాలయాల చిరునామాలను ప్రదర్శించటం

**శాఖలలో ఖాతాదారుల సేవ**

శాఖలలో అత్యుత్తమమైన మరియు నిలకడతో కూడిన సేవల పంపిణీ మరియు ఖాతాదారుని సౌకర్యం కోసం మేము కింది అంశాలను నిశ్చయరుస్తాము:-

- ప్రత్యేకించి సీనియర్ సిటిజన్‌లు, వికలాంగులు వంటివారికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ తగిన ఫర్నిచర్, తాగునీరు మొదలైనటువంటి మౌలిక వసతితో శాఖల వద్ద తగినంత చోటును కల్పించడం
- ఎంపిక చేసిన శాఖలలో నేను మీకు సహాయం చేయగలనా (మీ కోసం యస్) డెస్క్‌ని సమకూర్చడం
- శాఖలలో ఇంగ్లీషు, హిందీతోపాటు సంబంధిత ప్రాంతీయ భాషలో సంబంధిత ప్రకటనలను ప్రదర్శించడం
- ఖాతాదారు మాతో సంప్రదింపులు జరపడానికి అన్ని శాఖలలో మూడు భాషల్లో వుండే కౌంటర్ యొక్క పాత్రను ప్రదర్శించడం
- ఖాతాదారులకు ఉద్యోగుల స్పందన నిశ్చయపరచేందుకై మరియు ఖాతాదారులకు తమ లావాదేవీలకు సంబంధించి సహాయపడటానికై అధికారులకు తగిన శిక్షణను ఇవ్వడం

- బ్యాంకులో సేవ మరియు సౌకర్యాలకు సంబంధించి హిందీ, ఇంగ్లీషు మరియు సంబంధిత ప్రాంతీయ భాషల్లో అన్ని వివరాలతో కూడిన కరపత్రాలను అందుబాటులో ఉంచి వినియోగదారులకు అందించడం
- ఉద్యోగులు మరియు ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పడానికి అన్ని శాఖలలో తగిన భద్రత కల్పించడం
- ఉద్యోగులందరికీ తమ ఫోటో మరియు పేరు ను ప్రదర్శించే గుర్తింపు బ్యాడ్జ్‌ను కేటాయించడం
- నియమిత కాలవ్యవధిలో డెస్క్‌ను మారుస్తూండటం మరియు ప్రాథమికస్థాయి పర్యవేక్షణా ఉద్యోగాలను అప్పటించడం
- శాఖలు అందిస్తున్న సేవల నాణ్యతను అప్పుటికప్పుడే అధ్యయనం చేయడంకోసం నియమిత కాల విరామాలలో ప్రాంతీయ / ప్రధాన కార్యాలయం నుండి శాఖల వరకువుండే సీనియర్ అధికారులు సందర్శించడం
- ఖాతాదారు సేవ ప్రాతిపదికన వార్షిక అవార్డులు / రన్నింగ్ షీల్డు ఇవ్వడం ద్వారా ఉత్తమ శాఖలకు బహుమానాలు అందించడం
- నియమిత కాల ఖాతాదారుల సేవా సమావేశాలు, ఆడిట్ & ఖాతాదారు సంతృప్తి సర్వేలను నిర్వహించడం

## నేరుగా బ్యాంకు లావాదేవీలు జరిపే మార్గాలైన 'యస్ టచ్' లక్షణాలు

మాతో బ్యాంకు లావాదేవీలు జరపటానికి ప్రత్యామ్నాయ మరియు మార్పు చేయగల మార్గాల యొక్క విస్తృత స్థాయిలో ఎంపికలను అందిస్తోంది –

**రిటైల్ నెట్‌బ్యాంకింగ్**

- 'రెండు స్థాయిలలో రక్షణ / ప్రమాణీకరణ' - దుర్వినియోగాన్ని తగ్గిస్తుంది ఇంకా రక్షణ స్థాయిని పెంచుతుంది –
  - వ్యక్తిగత వినియోగదారులు - ఇంటర్‌నెట్ ద్వారా జరిపే బ్యాంకు లావాదేవీలకు ఒక్కసారి మాత్రమే పనిచేసే సంకేత పదాలను వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్న మొబైల్ ఫోనులకు పంపుతారు
  - వ్యక్తిగతం కాని వినియోగదారులు - లాగిన్ అయిన ప్రతిసారీ, ఒకసారి పనిచేసే సంకేతపదం రూపొందించబడుతుంది
- వ్యక్తిగత వినియోగదారుల కోసం 'ఒకే పిన్ (PIN)ఉపయోగించటం' - డెబిట్/ ATM కార్డు పిన్‌ని
  - ఇంటర్నెట్ ద్వారా బ్యాంకు లావాదేవీలు నిర్వహించటానికి మొదటిసారి రిజిస్టర్ చేయించుకోవటానికి
  - మీరు సంకేత పదం మర్చిపోయినప్పుడు మళ్లీ రూపొందించుకోవటానికి ఉపయోగించుకోవచ్చు
- ఇంటర్నెట్ ద్వారా బ్యాంకు అందించే లావాదేవీల విశిష్ట లక్షణాలు
  - ఫిక్సెడ్ డిపాజిట్లు మరియు రికరింగ్ డిపాజిట్లకు ఆన్‌లైన్ బుకింగ్
  - ఉపయోగించబడిన బిల్లుల చెల్లింపులకు రిజిస్ట్రేషన్
  - **MF ఆన్‌లైన్** సేవల ద్వారా అవాంతరాలు లేని కాగిత రహిత మదుపు, ఎంపిక చేసిన ప్రముఖ ఫండ్ హౌస్‌ల పథకాలలో లావాదేవీ ఉచితంగా చేసే సౌకర్యం
  - ఆన్‌లైన్ ద్వారా సరుకులు కొనటం/ ప్రయాణాలకు టిక్కెట్లు కొనటం
  - యస్ బ్యాంకు ఖాతా / వాణిజ్య ఖాతాలోకి నిధుల మళ్లింపు
  - NEFT / RTGS / IMPS ద్వారా యస్ బ్యాంకు ఖాతాలు కాని వాటిలో నిధుల మళ్లింపు
  - డిమాండు డ్రాఫ్టులను జారీ చేయటం
  - ఖాతా వివరణ పత్రాన్ని జారీ చేయటం
  - వ్యక్తిగత మరియు ఖాతా సమాచారం
  - చందాలు/ SMS మార్చటం / ఈ-మెయిల్ గురించి అప్రమత్తం చేయటం
  - ఇమెయిల్ ప్రకటన కోసం రిజిస్ట్రేషన్, వ్యక్తిగతీకరించబడిన డిపాజిట్ స్లిప్, మీ ఎఎంబిని తెలుసుకోండి, నాకు సేవను గుర్తు చేయండి వంటి విలువ ఆధారిత సేవలకోసం MySpace
  - సొమ్ము పర్యవేక్షణ - బ్యాంకులోని వివిధ ఖాతాలను సమిష్టీకరించటం, బ్రోకరేజీ ఖాతాలు, తరచుగా మారే ఖాతాలు మొదలైనవి ఉన్నాయి.

**మొబైల్‌బ్యాంకింగ్**

- యస్ బ్యాంకు రిటైల్ నెట్‌బ్యాంకింగ్ కోసం నమోదు చేసుకున్న వినియోగదారులు యస్ బ్యాంకుతో నమోదు చేసుకున్న మొబైల్ సంఖ్య నుంచి ఎస్ఎమ్ఎస్ **'YESMOB'**ను **567678**కు పంపించి మొబైల్‌బ్యాంకింగ్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా మొబైల్‌బ్యాంకింగ్‌ను ఉపయోగించడాన్ని ప్రారంభించవచ్చు
- మొబైల్ ద్వారా జరిపే బ్యాంకు లావాదేవీ సేవ అందించే విశిష్ట లక్షణాలు -
  - నిల్వల విచారణ
  - ఖాతాలో జరిపిన తత్కాల లావాదేవీల వివరాలు
  - జారీ చేయబడిన చెక్కులకు చెల్లింపులను నిలిపివేయమనే విజ్ఞప్తి

- చెక్కుల స్థితిపై విచారణ
    - చెక్కు పుస్తకాల జారీ కోసం విజ్ఞప్తి
    - యస్ బ్యాంక్ ఖాతాలకు నిధుల చెల్లింపులు
    - యస్ బ్యాంకు ఖాతా కానివాటికి NEFT / IMPS ద్వారా నిధుల చెల్లింపులు
    - ఖాతా వివరణ పత్రాలు
    - ఖాతాలో జరిగిన తత్కాల లావాదేవీల వివరాలు
    - ముందే చెల్లించిన మొబైల్ రీచార్జ్, DTH మరియు బిల్ చెల్లింపు వంటి వ్యాపార సేవలు

**SMSబ్యాంకింగ్**

అన్ని SMS బ్యాంకింగ్ అవసరాలకోసం ఒకే సంఖ్య (+91-9840909000), ఇది ముఖ్యమైన ఖాతా సమాచారాన్ని వినియోగదారు 24 x 7 అందుకునే వీలుకల్పిస్తుంది.

| | | |
|---|---|---|
| మొబైల్ నమోదు | YESREG | YESREG <Customer ID> |
| ఖాతా నిల్వ విచారణ | YESBAL | YESBAL <Customer ID> |
| ఖాతాలో గత 5 రోజుల లావాదేవీలు | YESTXN | YESTXN <Customer ID> |
| చెక్కు స్థితి విచారణ | YESCST | YESCST <Customer ID><cheque number> |
| చెక్కు అభ్యర్థనను నిలిపివేయండి | YESSTP | YESSTP <Customer ID><cheque number> |
| చెక్కుపుస్తకం అభ్యర్థన | YESCHQ | YESCHQ <Customer ID> |
| ఖాతాకి జోడించబడిన ఫిక్స్డ్ డిపాజిట్‌ల వివరాలు | YESFDQ | YESFDQ <Customer ID> |
| ఖాతా ప్రకటన కోసం అభ్యర్థన | YESSTM | YESSTM <Customer ID> |
| మద్దతుపొందిన పై అన్ని అభ్యర్థనల జాబితా | YESHLP | YESHLP <Customer ID> |

ఒకే ఖాతాదారు ఐడికి బహుళ ఖాతాలు జోడించబడినట్లయితే, దయచేసి సంబంధిత ఖాతా సంఖ్యను అభ్యర్థనల చివరన అందించండి. ఉదాహరణకు: YESSTP <Cust ID><Cheque No.><Account No.>

**మిస్డ్ కాల్ బ్యాంకింగ్**

మీ రిజిస్టర్డ్ మొబైల్ సంఖ్య (+91-9840909000) నుంచి "YESREG <Cust ID>" అని SMS పంపించడం ద్వారా మీరు మిస్డ్ కాల్ బ్యాంకింగ్ కోసం నమోదు చేసుకోవచ్చు

- 09223920000 కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా మీ ఖాతా నిల్వను తెలుసుకోండి
- 09223921111 కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా చివరి 5 లావాదేవీల జాబితాను పొందండి

**దయచేసి గమనించండి:-**

- బహుళ ఖాతాలు జోడించబడిన సందర్భంలో, మిస్డ్ కాల్ ఇచ్చినప్పుడు అన్ని ఖాతాల నిల్వలూ SMS లా పంపించబడతాయి, అయినప్పటికీ చివరి 5 లావాదేవీలు ప్రధాన ఖాతా సంఖ్యవి మాత్రమే అందించబడతాయి
- మిస్డ్ కాల్ బ్యాంకింగ్ కొరకై ప్రాథమిక ఖాతా సంఖ్యను మార్చేందుకై, దయచేసి (+91-9840909000)కి YESDEF <Cust ID><Account No.> అని SMS చేయండి
- బహుళ ఖాతాదారు ఐడీలతో మీ మొబైల్ సంఖ్యను నమోదు చేసినట్లయితే, మీరు ఈ సేవను పొందలేరు

**ATMలు మరియు డెబిట్ / ATM కార్డులు**

- NFS వీసా మరియు మాస్టర్‌కార్డ్ నెట్‌వర్క్‌లతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాగస్వామ్య బ్యాంకు ATMలు
- యస్ బ్యాంకు ATMలు అందించే విశిష్ట సేవలు
    - చెక్కు మదుపులు
    - నిల్వల విచారణ
    - క్లుప్త ప్రకటనలు
    - చెక్కు పుస్తకాల జారీ కోసం విజ్ఞప్తి
    - ఖాతా వివరణ పత్రాలు
    - పిన్ మార్పు
    - ఫిక్స్డ్ డిపాజిట్ తెరవడం
    - లీడ్ ఏర్పాటు (YBL వినియోగదారులు కానివారి కోసం)
    - టాటా స్కై DTH రిచార్జ్

    - మొబైల్ రీఛార్జ్
- ప్రపంచవ్యాప్తంగా అన్ని భాగస్వామ్య బ్యాంకు ATMలు వద్ద లభించే విశిష్ట సేవలు
    - నగదు తీసుకోవడం
    - నిల్వల విచారణ
    - పిన్ మార్పు
- ATMలు నుండి నగదు తీసుకోవడానికి మరియు షాపింగ్ టెర్మినల్స్ ద్వారా చెల్లింపులకి డెబిట్ కార్డుని ఉపయోగించవచ్చు POS స్థావరాలు)/నగదు చెల్లింపు మార్గాలు

**క్రెడిట్ కార్డు**

యస్ బ్యాంకు క్రెడిట్ కార్డులు ఉత్తేజకరమైన అంశాలు మరియు సాటిలేని ప్రయోజనాలతో వస్తున్నాయి! వాటిలో కొన్ని:

- మీ జీవన శైలి అవసరాలకు సరిపడే క్రెడిట్ కార్డుల శ్రేణి
- రివాల్వింగ్ క్రెడిట్‌పై అత్యుత్తమమైన వడ్డీ రేట్లు
- ఎన్నటికీ గడువు ముగియని రివార్డ్ పాయింట్లతో అసమానమైన రివార్డుల కార్యక్రమం
- భారతదేశంలోని అన్ని పెట్రోల్ బంకుల్లోనూ ఇంధన సర్‌చార్జి రద్దు

**వినియోగదారులు - బ్యాంకు వారికి సంబంధాలుండే సాధారణ విషయాలు**

**పొదుపు ఖాతా**

- పొదుపు ఖాతాలు వ్యక్తిగత వినియోగదారులకి సొమ్ము పొదుపు చేసే అలవాటు చేయటం ఇంకా భవిష్యత్తులో సొమ్ము అవసరాలను తీర్చుకునేటట్లు చేయటం కోసం రూపొందించబడ్డాయి
- ఈ ఖాతాల ద్వారా సొమ్ము మదుపు చేయటం/బయటకు తీయటం అనేది జమ చేయటం / చెక్కులు / ఖర్చు చేయటం / ATM కార్డు / ఇంటర్నెట్‌ల గుండా లావాదేవీల ద్వారా చేయవచ్చు
- ట్రస్టులు/సొసైటీల ద్వారా తెరవబడిన ఖాతాలు తెరవచ్చు (భారత రిజర్వు బ్యాంకు (RBI) ద్వారా అనుమతి పొందిన ప్రకారం)
- 1 సెప్టెంబర్ 2017 నుండి, క్రింది వడ్డీ రేట్లు రోజువారీ ముగింపు నిల్వలకు వర్తిస్తాయి మరియు కనిష్ఠంగా రూ. 1కి అది చేరగలుగుతుందనే లెక్కన త్రైమాసిక పద్ధతిలో చెల్లించబడుతుంది. 1/-.

| సేవింగ్స్ నిల్వలు | ప్రస్తుత రేటు | కొత్త రేటు అమలులోకి వచ్చిన తేదీ 1 సెప్టెంబర్' 17 |
|---|---|---|
| 1 లక్ష INR కంటే తక్కువ | 6% సంవత్సరానికి | 5% సంవత్సరానికి |
| 1 లక్ష నుండి 1 కోటి కంటే తక్కువ | 6% సంవత్సరానికి | 6% సంవత్సరానికి - **మార్పు లేదు** |
| 1 కోటి మరియు ఆపైన | 6.5% సంవత్సరానికి | 6.25% సంవత్సరానికి |

మరిన్ని వివరాల కోసం, దయచేసి యస్ బ్యాంకు శాఖ వద్ద మా ప్రతినిధులను సంప్రదించండి.

- ఈక్విటీ మరియు డెట్ యొక్క పబ్లిక్ ఇష్యూలో ASBA అప్లికేషన్‌ను ఖాతా నుంచి పెట్టవచ్చు
- ఖాతాదారుడు(లు) పేరుమీద జారీ కాబడిన చెక్కుల, డివిడెండు వారంటులను ఈ ఖాతా ద్వారా మాత్రమే తీసుకోగలరు. ఖాతాదారుడు(లు) పేరుమీద జారీ అయిన ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్లు తీసుకోబడవు
- 2 సంవత్సరములపాటు ఖాతాలో వినియోగదారుని ద్వారా లావాదేవీలు జరుపబడకపోతే ఆ ఖాతాని నిద్రాణమైన ఖాతాగా పరిగణిస్తారు
- ఖాతాదారుడు బ్యాంకు వారు కాలానుగుణంగా నిర్ణయించిన ధరల ప్రణాళిక ప్రకారం నెలవారీ/త్రైమాసిక సగటు నిల్వను ఖాతాలో నిర్వహించాల్సి ఉంటుంది. అలా ఉంచని యెడల సేవా రుసుము వసూలు చేయబడవచ్చు.

  **త్రైమాసిక సగటు నిల్వ (AQB)**ని ఒక ఆర్థిక త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్, జులై-సెప్టెంబర్, అక్టోబర్-డిసెంబర్, జనవరి-మార్చి) సగటున రోజు చివరన ఉంచే (EOD) నిల్వ ఆధారంగా లెక్కిస్తారు. ఉదాహరణకి - (EOD నిల్వ రోజు1+ EOD నిల్వ రోజు2..... ) / ఆర్థిక త్రైమాసికంలో రోజుల సంఖ్య

  **సగటు నెలవారీ నిల్వ (AMB)** నెల కాల అవధికి గాను ఖాతాలో రోజువారీ ముగింపు (ఇఒడి) నిల్వల సగటుగా లెక్కించబడుతుంది. ఉదాహరణకు – (EOD నిల్వ రోజు1+ EOD నిల్వ రోజు2......) / నెలలో కేలండర్ రోజుల సంఖ్య

**కరెంటు ఖాతాలు**

- కరెంటు ఖాతా అంటే ఒక డిమాండ్ డిపాజిట్ రూపం, ఖాతాలో ఉన్న నిల్వ లేక నిర్దిష్ట ఒప్పందపు మొత్తం ఆధారంగా ఎన్నిసార్లయినా డబ్బు తీసుకోవడానికి అనుమతించబడుతుంది.
- కరెంటు ఖాతాలను వ్యక్తులు యాజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, ప్రైవేటు, ప్రభుత్వరంగ సంస్థలు, హిందూ అవిభక్త కుటుంబాలు (HUFలు), సొసైటీలు, ట్రస్టులు మొదలైనవారు ప్రారంభించవచ్చు.
- కరెంటు ఖాతాలలో ఉన్న నిల్వలపై వడ్డీ చెల్లించబడదు
- 2 సంవత్సరముల పాటు ఖాతాలో వినియోగదారుని ద్వారా లావాదేవీలు జరుపబడకపోతే ఆ ఖాతాని నిద్రాణమైన ఖాతాగా పరిగణిస్తారు
- ఖాతాదారుడు బ్యాంకు వారు కాలానుగుణంగా నిర్ణయించిన ధరల ప్రణాళిక ప్రకారం త్రైమాసిక సగటు నిల్వను ఖాతాలో నిర్వహించాల్సి ఉంటుంది. అలా ఉంచని యెడల సేవా రుసుము వసూలు చేయబడవచ్చు. త్రైమాసిక సగటు నిల్వ (AQB)ని ఒక ఆర్థిక త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్, జులై-సెప్టెంబర్, అక్టోబర్-డిసెంబర్, జనవరి-మార్చి) సగటున రోజు చివరన ఉంచే (EOD) నిల్వ ఆధారంగా లెక్కిస్తారు. ఉదాహరణకి - (EOD నిల్వరోజు1+ EOD నిల్వ రోజు2...... EOD నిల్వ రోజు ఎన్) / ఆర్థిక త్రైమాసికంలో రోజుల సంఖ్య(ఎన్)

**ప్రపంచ భారతీయ బ్యాంకింగు**

- నాన్-రెసిడెన్షియల్ పొదుపు ఖాతాలు NRIలు, PIOలు మరియు విదేశాలలో చదువుకునే విద్యార్థులలో సొమ్ము పొదుపు చేసే అలవాటు చేయటం ఇంకా భవిష్యత్తులో సొమ్ము అవసరాలను తీర్చుకోవటంలో సహాయం చేయటం కోసం రూపొందించబడ్డాయి
- నాన్ రెసిడెన్షియల్ ఎక్స్టర్నల్ (NRI) మరియు నాన్ రెసిడెన్షియల్ ఆర్డినరీ (NRO) ఖాతాలను ప్రత్యేకమైన అవసరాల కోసం ప్రారంభించినప్పుడు భారతీయ రూపాయిలతో నిర్వహించవచ్చు. ఈ ఖాతాలో మదుపు చేయటం/బయటకు తీయటం అనేది విదేశాల నుంచి అమలు/చెక్కులు/డెబిట్/ ATM కార్డు/ఇంటర్నెట్ల గుండా బ్యాంకు లావాదేవీల ద్వారా చేయవచ్చు
- నాన్ రెసిడెంట్ ఎక్స్టర్నల్ (NRE) మదుపు ఖాతాలు, విదేశంలోని బ్యాంకు ద్వారా భారతదేశంలో జమ చేయబడే నిధుల ద్వారా తెరవవచ్చు. ఇది ఒక తిరిగి పంపగల ఖాతా ఇంకా మరొక NRE ఖాతా నుండి లేదా FCNR (బి) ఖాతా (బి) నుండి నిధుల మళ్లింపు కూడా అనుమతించబడుతుంది. NRE ఖాతా ద్వారా ప్రాంతీయ చెల్లింపులు స్వేచ్ఛగా జరుపవచ్చు
- నాన్ రెసిడెంట్ ఆర్డినరీ (NRO) మదుపు ఖాతాలు, ప్రాంతీయంగా అధీకృతం చేయబడిన లావాదేవీల కోసం నిధుల సేకరణకై ప్రారంభించబడతాయి. NRO మదుపు ఖాతాలోని అసలు వెనుకకు తిప్పి పంపబడదు. కానీ ప్రస్తుత ఆదాయం, ఒక సంవత్సరంలో NRO నిల్వలపై వచ్చిన వడ్డీ/భారతదేశంలో ఉన్న ఆస్తుల అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం, 1 మిలియన్ అమెరికా డాలర్ల వరకు రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం వెనుకకు తిప్పి పంపవచ్చు
- NRE / NRO డిపాజిట్లకు వడ్డీ రేట్లను శాఖలవద్ద మరియు బ్యాంకు వెబ్‌సైట్‌లోనూ ప్రదర్శించాలి
- 1 సెప్టెంబర్ 2017 నుండి, క్రింది వడ్డీ రేట్లు రోజువారీ ముగింపు నిల్వలకు వర్తిస్తాయి మరియు కనిష్ఠంగా రూ. 1కి చేరగలుగుతుందనే లెక్కన త్రైమాసిక పద్ధతిలో చెల్లించబడుతుంది. 1/-.

| సేవింగ్స్ నిల్వలు | ప్రస్తుత రేటు | కొత్త రేటు అమలులోకి వచ్చిన తేదీ 1 సెప్టెంబర్' 17 |
|---|---|---|
| 1 లక్ష INR కంటే తక్కువ | 6% సంవత్సరానికి | 5% సంవత్సరానికి |
| 1 లక్ష నుండి 1 కోటి కంటే తక్కువ | 6% సంవత్సరానికి | 6% సంవత్సరానికి – ***మార్పు లేదు*** |
| 1 కోటి మరియు ఆపైన | 6.5% సంవత్సరానికి | 6.25% సంవత్సరానికి |

మరిన్ని వివరాల కోసం, దయచేసి యస్ బ్యాంకు శాఖ వద్ద మా ప్రతినిధులను సంప్రదించండి

- 2 సంవత్సరములపాటు ఖాతాలో వినియోగదారుని ద్వారా లావాదేవీలు జరుపబడకపోతే ఆ ఖాతాని నిద్రాణమైన ఖాతాగా పరిగణిస్తారు

  ఖాతాదారుడు బ్యాంకు వారు కాలానుగుణంగా నిర్ణయించిన ధరల ప్రణాళిక ప్రకారం నెలవారీ/త్రైమాసిక సగటు నిల్వను ఖాతాలో నిర్వహించాల్సి ఉంటుంది. అలా ఉంచని యెడల సేవా రుసుము వసూలు చేయబడవచ్చు

**1. త్రైమాసిక సగటు నిల్వ (AQB)**ని ఒక ఆర్థిక త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్, జూలై-సెప్టెంబర్, అక్టోబర్-డిసెంబర్, జనవరి-మార్చి) సగటున రోజు చివరన ఉంచే (EOD) నిల్వ ఆధారంగా లెక్కిస్తారు. ఉదాహరణకి - (EOD నిల్వ రోజు1+ EOD నిల్వ రోజు2..... ) / ఆర్థిక త్రైమాసికంలో రోజుల సంఖ్య

**2. సగటు నెలవారీ నిల్వ (AMB)** నెల కాలవ్యవధికి గాను ఖాతాలో రోజువారీ ముగింపు (ఇఒడి) నిల్వల సగటుగా లెక్కించబడుతుంది. ఉదాహరణకు – (EOD నిల్వ రోజు1+ EOD నిల్వ రోజు2......) / నెలలో కేలండర్ రోజుల సంఖ్య

**నిర్ణీత కాలపు మదుపు ఖాతాలు**

- మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే మీకు చెప్పటానికి మీ శాఖ సిబ్బంది ఎప్పుడూ తయారుగా ఉంటారు. ఇంకా వారు మీరు పెట్టుబడి పెట్టమన్న విభిన్న మదుపు ఖాతాలు ఇంకా మీ అవసరాలకి తగ్గట్టుగా పెట్టుబడులలో సహాయం చేయటానికి సిద్ధంగా ఉంటారు
- నిర్ణీత కాలపు మదుపు ఖాతాలను వ్యక్తులు యాజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు, ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలు, హిందూ అవిభక్త కుటుంబాలు (HUPలు)/ సొసైటీలు, ట్రస్టులు మొదలైనవారు ప్రారంభించవచ్చు
- కొన్ని నిర్ణీతకాల మదుపు పథకాలు వయస్సులో పెద్దవారికి అధిక వడ్డీ రేట్లను అందించవచ్చు
- ముందుగా తెలిపితే తప్ప పరిపక్వతకి రాకముందు తీసుకోవటానికి అనుమతిస్తారు. అయితే మదుపు ఉంచిన కాల వ్యవధిలో అమలులో ఉన్న వడ్డీ రేటు లేదా ఒప్పందంలోని వడ్డీ రేటులలో ఏది తక్కువ అయితే దానిని చెల్లిస్తారు. కానీ ముందుగా తీసుకునే మదుపులలో బ్యాంకులో 7 రోజులకన్నా తక్కువ ఉన్న వాటికి వడ్డీ చెల్లించబడదు
- అభ్యర్థన మేరకు టర్మ్ డిపాజిట్లు గడువు తేదీలలో నవీకరించబడతాయి మరియు బ్యాంకు చేత అదే విధమైన కాలవ్యవధికి ఎప్పటికప్పుడు నిర్ణయించబడే అమలులో ఉన్న రేట్ల ప్రకారం వడ్డీ చెల్లించబడుతుంది. నిర్దిష్ట ఆదేశాలు లేనప్పుడు, కోటి రూపాయల కంటే తక్కువ మొత్తాల్లోని డిపాజిట్లు ఆటోమేటిక్‌గా అవి మెచ్యూర్ అయినప్పుడు అమలులో వున్న వడ్డీరేట్లతో అదే కాలవ్యవధికి లేదా వర్తించే షరతుల ప్రకారం నవీకరించబడతాయి
- తెలుపబడిన వడ్డీ రేట్లు సంవత్సరానికి అంటే సంవత్సరంలోని రోజులు ఖచ్చితంగా తీసుకోబడతాయి (అంటే లీపు సంవత్సరంలో 366 రోజులు)
- మదుపులపై వడ్డీని మూడు నెలలకి ఒకసారి చెల్లిస్తారు. లేదా మూడు నెలలకి ఒకసారి చక్రవడ్డీని లెక్కిస్తారు (అంటే వడ్డీని తిరిగి పెట్టుబడిగా పెడతారు) లేదా తగ్గించిన విలువతో నెలకు ఒకసారి, లేదా పరిపక్వానికి వచ్చే రోజున వినియోగదారుని ఎంపిక ప్రకారం చెల్లిస్తారు
- వడ్డీ రేట్లు కాలానుగుణంగా సవరించబడతాయి మరియు ప్రజలు తెలుసుకోవడానికి వీలుగా శాఖలలోనూ, బ్యాంకు" వెబ్ సైట్ లోనూ ప్రదర్శిస్తారు
- సవరించబడిన రేట్లు నవీకరణం చేయబడిన మరియు క్రొత్త మదుపులకు మాత్రమే వర్తిస్తాయి. పాత మదుపులకు ఒప్పందం నాటి వడ్డీయే కొనసాగుతుంది
- ఆదాయపు పన్ను శాఖాధికారులు నిర్ణయించిన ప్రకారం మూలంలోనే పన్ను మినహాయించటం (TDS.) మదుపులపై వడ్డీ రేట్లు, మదుపు చేసిన వారికి, ఆర్థిక సంవత్సరానికిగా ఉంటుంది
- పన్ను మినహాయింపు లేకుండా మదుపులపై వడ్డీని పొందటానికై ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే పత్రం నెం.15 H/G లో ధృవీకరణ ఇవ్వవలసి ఉంటుంది
- మినహాయించిన పన్నుకు బ్యాంకు TDS ధృవపత్రం ఇస్తుంది
- స్వీప్-ఇన్ సౌకర్యం పొదుపు / కరెంటు ఖాతాలను నిర్ణీత కాలపు మదుపు ఖాతాలతో కలుపుతుంది. తగిన నిల్వ లేని సందర్భంలో కలుపబడిన నిర్ణీత కాలపు మదుపు 'చివరిగా వచ్చింది ముందుగా' (స్వీప్-ఇన్ యొక్క సెటప్) పరిపక్వతకి రాకముందే బయటకు తీయబడి కావలసిన మొత్తాన్ని పొదుపు / కరెంటు ఖాతాకు మళ్లిస్తారు.
- నిర్ణీత కాలపు మదుపులపై, కొంత మొత్తం వరకూ, సూచించబడిన వడ్డీరేట్లతో, రుణం మంజూరు చేస్తారు
- సంయుక్తంగా చేసిన నిర్ణీత కాల మదుపులు –
  - సంయుక్త మదుపుదార్లు అందరూ విజ్ఞప్తిపై సంతకం చేసిన తర్వాతే నిర్ణీత కాల మదుపులను పరిపక్వతకి రాకముందే చెల్లించటానికి అనుమతిస్తారు. ముందుచెప్పినదాంతో పనిలేకుండానే, "ఏ ఒక్కరితోనైనా లేదా నిర్వహించేవారి"తో లేక "మునుపు ఉన్నవారు లేక నిర్వహించేవారి"తో అనే ఆదేశాన్ని వినియోగదారు(లు) ఆమోదించినప్పుడు, టర్మ్/ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉన్న సందర్భంలో, మరొకరు చనిపోయినప్పుడు బతికి ఉన్న సంయుక్త మదుపుదారు ద్వారా ఆ టర్మ్/ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను పరిపక్వతకు రాకముందే తీసుకోవడానికి బ్యాంకు అనుమతిస్తుంది. ఇది సంయుక్త మదుపుదార్ల నుంచి సంయుక్త ఆదేశం వచ్చిన సందర్భాల్లో వర్తిస్తుంది
  - ఇట్టి నిర్ణీత కాలపు మదుపుపై రుణం కావాలనుకుంటే, రుణ మంజూరు దరఖాస్తుపై సంయుక్త మదుపుదార్లందరూ సంతకం చేయాలి

- ఖాతాదారుడు తన డిపాజిట్‌ని మెచ్యూర్ కాకముందే ఉపసంహరించుకున్నట్లయితే, బ్యాంకు వద్ద డిపాజిట్‌గా ఉన్న కాల అవధికి గానూ, డిపాజిట్ చేసిన తేదీనాటికి అమలులో ఉన్న వడ్డీ రేటు చెల్లించబడుతుంది. దేశీయ & NRO మదుపుల విషయంలో, బుకింగ్ చేసిన తేదీ తరువాత 7 రోజుల లోపే డిపాటిజ్ మెచ్యూర్ కాకముందే తీసుకున్నట్లయితే వడ్డీ చెల్లించబడదు. NRE/FCNR డిపాజిట్ విషయంలో, బుకింగ్ చేసిన తేదీ తరువాత 1 సంవత్సరం పూర్తయ్యే ముందే NRE/FCNR డిపాజిట్ మెచ్యూర్ కాకముందే ఉపసంహరించుకున్నట్లయితే వడ్డీ రేటు చెల్లించబడదు. FCNR (బి) డిపాజిట్ల విషయంలో, సంవత్సరానికి కోట్ చేసిన వడ్డీ రేట్లు లీప్ సంవత్సరంతో పనిలేకుండా సంవత్సరానికి 360 రోజులన్న ప్రాతిపదికన చెల్లించబడతాయి

## మీ వినియోగదారుల మార్గదర్శకాలు తెలుసుకోండి

- భారత రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా ఈ బ్యాంకు మీ వినియోగదారుని తెలుసుకోండి (KYC) విధానాన్ని కలిగి ఉంది.
- బ్యాంకు యొక్క KYC సిద్ధాంతం, ఉద్దేశపూర్వకంగా కానీ లేదా అనుద్దేశపూర్వకంగా కానీ, నేరస్థులు డబ్బు పంపుకోవడానికి లేదా టెర్రరిస్టుల ఆర్థిక కార్యకలాపాలకి ఉపయోగపడటాన్ని నివారిస్తుంది. ఈ సిద్ధాంతం బ్యాంకువారు, ఇంకా బ్యాంకులకు జరిగే ఏమైనా ప్రమాదాలను తెలివిగా ఎదుర్కోవడానికి సాయపడుతుంది. వారి వినియోగదారులనూ, వారి ఆర్థిక వ్యవహారాలను తెలుసుకోవడానికి/ఇంకా బాగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.
- బ్యాంకుతో సంబంధాలు ఏర్పర్చుకున్న, ఖాతాలు ప్రారంభించిన లేదా బ్యాంకులో ప్రముఖమైన వ్యాపార లావాదేవీలు నిర్వహించే వినియోగదారుల గుర్తింపును ఖచ్చితంగా తెలిపే వివరాలు, పత్రాల కోసం బ్యాంకు వారు తగిన KYC విధానాన్ని మరియు అంతర్గత నియంత్రణ పద్ధతులను పాటిస్తారు.
- ఖాతాను ప్రారంభించే సమయంలో, బ్యాంకు వారు, ఖాతా ప్రారంభించేవారి చట్టపరమైన గుర్తింపు పత్రాన్ని చిరునామాను తెలిపే పత్రాన్ని, సంతకాన్ని తీసుకుంటారు
- సూచించబడే పత్రాను వినియోగదారుని నుండి తీసుకుంటారు
    - వినియోగదారుని యొక్క చట్టపరమైన గుర్తింపు మరియు అస్తిత్వం కోసం పాస్ పోర్టు/ఆధార్ కార్డు PAN కార్డు/ఓటరు గుర్తింపు కార్డు/డ్రైవింగు లైసెన్సు మొదలైనవి
    - చిరునామాని సరిచూచుకోవడానికి - టెలిఫోన్ బిల్లు/బ్యాంకు ఖాతా వివరాలు/ రేషను కార్డు/ విద్యుత్ బిల్లు/పాస్‌పోర్టు మొదలైనవి
    - సంతకపు ధృవీకరణకి - చెల్లుబాటయ్యే పాస్‌పోర్టు / PAN కార్డు / డ్రైవింగ్ లైసెన్సు మొదలైనవి.

  వ్యక్తిగత ఖాతాల విషయంలో పైన పేర్కొన్న పత్రాలతో పాటు ఫొటో కూడా తీసుకోబడుతుంది
- ప్రతి రోజు జరిగేవి కాకుండా విభిన్నంగా జరిగే పనులను గుర్తించడం ద్వారా నష్టభయాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి లేదా తగ్గించటానికి వినియోగదారుల లావాదేవీలను కూడా బ్యాంకు మామూలుగా పర్యవేక్షిస్తుంది

## ఆర్థికపరమైన చేర్పులు

- ఆర్థికపరమైన చేర్పులు అధికంగా జరపడానికి వీలుగా, బ్యాంకు నో ఫ్రిల్స్ పొదుపు ఖాతాలను, కనీస నిల్వ అవసరం లేకుండా, చెక్కు పుస్తకం, డెబిట్/ ATM కార్డు, ఇంటర్నెట్, మొబైల్ ద్వారా బ్యాంకు లావాదేవీలు, ఈ మెయిల్/ SMS అప్రమత్తతతో అందిస్తోంది
- "ఏ ఒక్క వినియోగదారుడు ఆమె/అతడు వారి గుర్తింపు మరియు/లేదా చిరునామాకి సంబంధించిన పత్రాలు అందచేయనంత మాత్రాన బ్యాంకు సేవలు వినియోగించుకోకుండా తిరస్కరించకూడదు" అని హామీనిచ్చే మార్గదర్శక సూత్రం.
- ఖాతాను ప్రారంభించడానికి అవసరమైన పత్రాలకు సడలింపు కూడా ఉంటుంది. ఆ ఖాతాలో జమలకి/నిల్వకి గరిష్ట పరిమితి ఉంటుంది
- బ్యాంకు వారు KYC పత్రాలలో సడలింపు ఇవ్వటం బ్యాంకు మార్గదర్శక సూత్రాలలో ఉన్న పొదుపు ఖాతాలకు కనీస సగటు త్రైమాసిక నిల్వ వంటి షరతులను సడలించడమే కాక, తక్కువ ఆదాయం వస్తున్న వినియోగదారుల విషయంలో వారికి ఖర్చులు తగ్గించడానికి, వారి ఫొటోలు తీసుకునే ఏర్పాటు, జిరాక్సు కాపీలు తీసుకునే ఏర్పాట్లు కూడా చేస్తారు

**నామనిర్దేశన సౌకర్యము**

- వ్యక్తిగతంగా ప్రారంభించిన ఖాతాలకు (అంటే ఒక్కరు/సంయుక్తంగా తెరచిన ఖాతాలు అదేవిధంగా ఒకే యజమాని గల సంస్థల ఖాతాలుకు మాత్రమే నామనిర్దేశన సౌకర్యం అందుబాటులో ఉంటుంది) అంటే ప్రాతినిధ్య హక్కులతో తెరిచిన ఖాతాలకు నామనిర్దేశన సౌకర్యం అందుబాటులో ఉండదు
- నామనిర్దేశన ఒక వ్యక్తిపేరుతో మాత్రమే చేయగలరు
- ఖాతాదారుని జీవిత కాలంలో ఎప్పుడైనా నామనిర్దేశన చేయడం, రద్దుచేయడం, మార్చడం చేయవచ్చు. నామనిర్దేశన చేసే, రద్దుచేసే, మార్పు చేసే సమయంలో సాక్షి అవసరం. మరియు విజ్ఞప్తి పైన ఖాతాదారులందరూ సంతకం చేయాలి
- నామనిర్దేశన చేయబడ్డ వ్యక్తి మైనరు అయితే మదుపు చేసిన వ్యక్తి (వ్యక్తులు), అతని మైనారిటీ తీరకుండానే ఖాతాదారుడు మరణిస్తే మదుపు చేయబడిన సొమ్ము తీసుకోవడానికై మరొకరిని నియమించవచ్చు
- నామనిర్దేశన సౌకర్యం లేకుండా ప్రస్తుతం ఉన్న ఖాతాలకు, శాఖలలో ఉన్న తగిన పత్రాన్ని పూర్తి చేయడం ద్వారా ఖాతాదారుడు (లు) నామనిర్దేశన చేయవచ్చు

పై సదుపాయం మదుపు చేసినవారు చనిపోయినప్పుడు క్లెయింలను తొందరగా చేయడానికి, కుటుంబ సభ్యులకు తలెత్తే ఇబ్బందులు తగ్గించుకోవడానికి ఉపయోగపడుతుంది. నామనిర్దేశన సౌకర్యం పొందని వినియోగదారులు (క్రొత్త లేదా ఇప్పటికే ఉన్న) నామనిర్దేశన సౌకర్యం పొందాలని సూచిస్తున్నాము

**శాశ్వత ఆదేశాలు & ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలు**

- ముందుగా తెలిపిన తేదీలో/కాలవ్యవధులలో ఆ బ్యాంకులోని ఒక ఖాతాలోని నిధులను అదే బ్యాంకులోని మరియొక ఖాతా/ఖాతాలలోకి మళ్లించటానికి బ్యాంకుకు శాశ్వత ఆదేశాలు ఇవ్వవచ్చు
- ఆటోమేటిక్ క్లియరింగ్ హౌస్ (ACH)ముందుగా తెలిపిన కాలవ్యవధులలో ఆ బ్యాంకులోని ఒక ఖాతాలోని నిధులను అదే బ్యాంకులోని మరియొక ఖాతా/ఖాతాలలోకి బదిలీ చేయడానికి/జమ చేయటానికి ఆదేశాలు ఇవ్వవచ్చు. దీనిని డివిడెండు, వడ్డీ, జీతం, పెన్షను, మొదలైన చెల్లింపులకు సంస్థల చేత లేదా ఉపయోగించుకునే కంపెనీలైన ఫోను, విద్యుత్ కంపెనీలు, లేదా ఇంటిపన్ను, నీటిపన్ను వంటి ఖర్చులకు లేదా ఆర్థిక సంస్థలు/బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థలకు రుణాల వాయిదాలు, లేదా వ్యక్తులు క్రమంగా పెట్టే పెట్టుబడులకూ వాడవచ్చు

**జమకు సంబంధించిన సేవలు**

- వినియోగదారులు ఒకే కేంద్రం నుండి మరొక కేంద్రానికి జమ చేయవచ్చు
    - దూరప్రాంతాలలో చెల్లించబడే (భిన్న నగరాలు చెక్కులు), తొందరగా క్లియర్ కావడానికి అన్ని యస్ బ్యాంక్ శాఖ ప్రాంతాలలోని ప్రాంతీయ క్లియరింగ్ లలో మదుపు చేయవచ్చు
    - డిమాండ్ డ్రాఫ్టులు 950కి పైగా ప్రాంతాలలో చెల్లించబడతాయి.
    - 15,000 ప్రాంతాలలోని 90,000 కు పైగా బ్యాంకు శాఖల ఖాతాలకు నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్.ఇ.ఎఫ్.టి) ద్వారా చెల్లించవచ్చు
    - 15,000 ప్రాంతాలలోని 90,000 కు పైగా బ్యాంకు శాఖల ఖాతాలకు రియల్ టైం గ్రాస్ సెటిల్‌మెంట్ (RTGS) ద్వారా చెల్లించవచ్చు
    - భారతదేశం నుండి వెలుపలికి/బయటనుండి భారతదేశం లోపలికి తంత్రీ మళ్లింపు ద్వారా విధులను జమ చేయవచ్చు. ప్రస్తుతం ఇది 15 విభిన్న కరెన్సీలలో లభ్యమవుతోంది
    - వీసా దరఖాస్తులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ మరియు చట్టపరమైన / నియంత్రణ సంస్థలకోసం డబ్బు చెల్లించినట్లయితే బ్యాంకు ఖాతాదారులు కాని వారికోసం రూ. 50,000/-కన్నా తక్కువ మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్ లు జారీ చేయబడతాయి

**డిమాండు డ్రాఫ్టల రెండవ ప్రతులు మరియు డ్రాఫ్టులు / చెల్లింపు ఆదేశాలు**

- డబ్బులు చెల్లించే శాఖ (డ్రాయీ శాఖ) నుండి చెల్లించనందుకు జరిమానా ప్రాతిపదికన రూ.5000 వరకు డూప్లికేట్ డిమాండ్ డ్రాఫ్టును బ్యాంకు జారీ చేస్తుంది

- వినియోగదారుని నుండి విజ్ఞప్తిని అందుకున్న పక్షం రోజులలో డిమాండు డ్రాఫ్టు యొక్క రెండవ ప్రతి జారీ చేయబడుతుంది. పైన పేర్కొన్న సమయంలోగా డిమాండ్ డ్రాఫ్టుల యొక్క రెండవ ప్రతి జారీ చేయబడకపోతే, వినియోగదారునికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి పరిహార ప్రభావం ప్రకారం వడ్డీ చెల్లించబడుతుంది

**చెక్కులు సేకరించే సేవలు**

యస్ బ్యాంకు యొక్క ఆమోదించబడిన చెక్కులు సేకరించే సేవల విధానాన్ని ప్రదర్శన బల్లలపై ప్రదర్శిస్తారు. ఇది వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాలకు చెక్కుల సేకరించే విధానాన్ని గురించి తెలుసుకోండి. చెక్కులు సేకరించే విధానంలోని కొన్ని అంశాలు:

- ఈ క్రింది ఇచ్చినవి ఖాతాలో మదుపు చేయబడిన సేకరణలో ఉన్న కొన్ని కాలనియంత్రణలు

| | చెక్కు రకము | నిధుల లభ్యత | లావాదేవీ రకం | రిమార్కులు |
|---|---|---|---|---|
| ఎ | ప్రాంతీయ చెక్కు - MICR క్లియరింగ్/ MICR క్లియరింగ్ కానివి | బదిలీ చెక్ కొరకు అదేరోజు జమ/ (TRF ప్రాడక్ట్ )/స్థానిక చెక్ కోసం తదుపరి రోజు జమ (LCC ప్రాడక్ట్) ఆ నగరంలో చెక్కుల రిటర్న్ యొక్క క్లియరింగ్ హౌస్ టైమ్‌లైన్స్ ఆధారంగా ఖాతాదారు ఉపసంహరణకు స్పష్టమైన నిధులు అందుబాటులో ఉంటాయి | క్లియరింగ్ హౌస్ | ప్రాంతీయ క్లియరింగు శాఖ నిబంధనల ప్రకారం, చెక్కు ఇచ్చిన బ్యాంకు, చెల్లించే బ్యాంకు ఒకే క్లియరింగు ప్రాంతానికి చెందాలి. |
| బి | మెట్రో ప్రాంతాల్లో మదుపు చేయబడిన ఇతర ప్రాంతపు చెక్కు మరియు ఇతర మెట్రో ప్రాంతం (ముంబై, చెన్నై, కోల్‌కటా & న్యూఢిల్లీ) లో చెల్లించబడాలి | 7 పనిదినాలు | వసూలుపై ఆధారపడి | |
| సి. | మెట్రో ప్రాంతాలు కాని ప్రాంతాల్లోని యస్ బ్యాంకు శాఖల్లో చెల్లించబడే ఇతర ప్రాంతపు చెక్కు | 10 పని దినాలు | వసూలుపై ఆధారపడి | |
| | రాష్ట్ర రాజధానులు లేదా మెట్రో కేంద్రాల (ఈశాన్య రాష్ట్రాలు మరియు సిక్కింలు కాకుండా) చెల్లించబడే ఇతర ప్రాంతాల చెక్కులు | 10 పని దినాలు | వసూలుపై ఆధారపడి | |
| డి | యస్ బ్యాంకు శాఖ లేని ప్రాంతాలలో చెల్లించబడే ఇతర ప్రాంతాల చెక్కులు | 14 పనిదినాలు | వసూలుపై ఆధారపడి | |

**నిబంధనలు:**

- డబ్బు ఏర్పాట్లననుసరించి జమచేసే సమయాలు మారతాయి. అవి ఒప్పుకున్న ఏర్పాట్ల ప్రకారం వర్తిస్తాయి
- శాఖా ప్రాంగణంలోని కౌంటరు మరియు సేకరణ పెట్టెల్లో పేర్కొనబడిన సమయాల్లోగా మదుపు చేసిన ప్రాంతీయ చెక్కులు అన్నీ అదే రోజు క్లియరింగుకి పంపబడతాయి
- పేర్కొనబడిన సమయం తర్వాత మరియు ఆఫ్ - సైల్ ATMలుతో సహా శాఖా ప్రాంగణం వెలుపల సేకరణ పెట్టెలలో మదుపు చేసిన చెక్కులు తర్వాతి క్లియరింగు భ్రమణంలో సమర్పించబడతాయి
- ప్రతి శాఖలోనూ ఈ ప్రత్యేకించబడిన సమయం సాధారణంగా క్లియరింగు హౌస్ సమయానికి రెండు గంటలు ముందుగా ఉంటుంది మరియు ఇది ప్రతిశాఖలోనూ ప్రదర్శించబడుతుంది
- బయటి ప్రాంతాల చెక్కులు (యస్ బ్యాంకు లిమిటెడ్ క్లియరింగ్ సౌకర్యం లేని ప్రాంతాలలో) కలెక్షన్ కోసం పంపబడతాయి
- వినియోగదారులు ఈ పద్ధతులను ఉపయోగించుకోవడానికి, తీసుకోవడానికి తగినంత నిల్వపై ఆధారపడి ఉంటుంది. విభిన్న ప్రాంతాలలో క్లియరింగ్ చేసి తిరిగి ఇచ్చే సమయాల ఆధారంగా చెల్లించే విధులు వరుసగా అందుకోబడతాయి.

పై మార్గదర్శకాలు యస్ బ్యాంకు యొక్క వర్తమాన చెక్కు వసూలు విధానం ప్రకారం ఉంటాయి. ఈ విధానం సమయానుకూలంగా మారుతూ ఉంటుంది. కావున దయచేసి మీ తాజా చెక్కులు జమచేసే విధానం కొరకు వెబ్‌సైట్‌లో చూడండి.

**వెంటనే జమ చేసే సౌకర్యం**

చెక్కులు వెంటనే జమ చేసే విధానం గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి దయచేసి మా చెక్కుల జమచేసే విధానాన్ని పరిశీలించండి. మా చెక్కులు చెల్లించే విధానం ప్రదర్శనా బల్లపైనా ఇంకా వెబ్‌సైట్ లోనూ ప్రదర్శించబడింది.

**మట్టికొట్టుకుపోయిన/కొద్దిగా చిరిగిన నోట్లను మార్చుకొనుట**

బ్యాంకు యొక్క అన్ని శాఖల్లోనూ, మట్టికొట్టుకుపోయిన/ కొద్దిగా చిరిగిన అసలైన నోట్లను మార్చుకోవచ్చు. మరియు చిరగడానికి కారణాలు అనుమానించదగ్గవి లేదా మోసపూరితమైనవి కాకుండా మిగిలిన రకాల చిరిగి నోట్లను అన్ని పరిమాణాలలో కూడా మార్చుకోవచ్చు. ఈ విషయంలో ఆర్.బి.ఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మార్చబడతాయి

**ఒక సురక్షితమైన బ్యాంకింగు కోసం మంచి వినియోగదారుల అలవాట్లు**

- చెక్కుపుస్తకం/పాస్ పుస్తకాలను సురక్షిత ప్రాంతాలలో ఉంచాలి
- చెక్కును వ్రాసేటప్పుడు వెనుకవైపు కార్బన్ కాగితాన్ని వాడితే మంచిది
- వీలైనంత మేరకు క్రాస్ చేయబడిన/ఖాతా ద్వారా చెల్లించబడే విధంగా చెక్కులు జారీ చేయండి
- చెక్కులు జారీ చేసేముందు పేరు, తేదీ, అక్షరాలలో, అంకెలలో రాయబడిన మొత్తం, క్రాస్ చేయడం మొదలైన వివరాలను సరి చూసుకోండి. వీలైనంతమేరకు చెక్కులను దగ్గరలోని రూపాయికి సరి చేసి ఇవ్వండి.
- ఖాతా రకానికి అవసరమైన సగటు కనీస నిల్వను ఉండేటట్టు చూడండి
- ఖాతాలో తగినంత నిల్వ లేకుండా చెక్కులు జారీ చేయకండి. అది నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం కింద విచారణార్హమైన నేరం అవుతుంది
- ఖాతాలో నుండి ఖర్చుచేయడానికి ఇవ్వబడిన శాశ్వత ఆదేశాలు /ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలను అమలు చేయడానికి గడువు తేదీ నాటికి ఖాతాలో తగినంత నిల్వ ఉండేలా చూడండి
- చెక్కులు లేదా ఇతర ఆర్థిక పత్రాలు రిజిస్టరు పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపండి
- మదుపుదారు(లు) మరణించిన సందర్భంలో ఉత్తరాధికార ధృవపత్రం లేదా వారసత్వ ధృవపత్రాలు సరిచూడటం వంటివి లేకుండా బకాయిలను వసూలు చేసుకోవడాన్ని తేలిక చేసుకోవడం కోసం, నామనిర్దేశన సౌకర్యాన్ని ఉపయోగించుకోండి. ఇది వసూలును తేలికపరుస్తుంది
- ఖాతా నెంబర్లు, స్థిర మదుపుల వివరాలు మొదలైనవి విడిగా నమోదు చేసుకోండి
- చిరునామా, ఫోను నెంబర్, మొదలైన వాటిలో ఏవిధమైన మార్పులు జరిగితే వెంటనే వాటిని గురించి సరైన ఆధారలతో బ్యాంకుకు తెలియచేయండి
- డెబిట్/ATM కార్డు, డిమాండ్ డ్రాఫ్టు, చెక్కుపుస్తకం/చెక్కు కాగితం/కాగితాలు మొదలైనవి పోతే వెంటనే మీ శాఖకు/సంప్రదింపు కేంద్రానికి తెలియజేయండి
- ప్రతిసారీ జరిపే లావాదేవీలు/చెల్లింపులను తగ్గించుకోవడానికి, శాశ్వత ఆదేశాలు, ఉపయోగించుకునే బిల్లుల చెల్లింపు, ఇంకా ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సేవలను ఉపయోగించుకోండి
- మా సేవల మీద మీ అభిప్రాయాన్ని అందించండి మరియు సేవాలోపాలను శాఖ/సంప్రదింపు కేంద్రం దృష్టికి తీసుకురండి
- ఖాళీ చెక్కు(లు)పై సంతకం చేయకండి. మీ సంతకం సమూనాని చెక్కుపుస్తకం/ పాసు పుస్తకాలపై నమోదు చేయకండి

- శాఖలు/ATMలు లోని చెక్కుల సేకరణ పెట్టెలలో నిర్ణయించిన సమయంలోగా మదుపు చేయండి. అట్టి సేకరణ పెట్టెల వద్ద నిర్ణయించిన సమయం ప్రదర్శించబడుతుంది
- మీ డెబిట్/ATM కార్డు/ఇంటర్నెట్ ద్వారా లావాదేవీలు జరపడానికి ఉపయోగించే పిన్‌ని యస్ బ్యాంకు సిబ్బందికి కానీ లేదా ATM వద్ద ఉండే సెక్యూరిటీ గార్డులతోబాటు ఎవరికీ తెలియనీవద్దు
- మీ కార్డు దుర్వినియోగాన్ని నివారించడానికి కార్డుపై సంతకం కోసం ఇవ్వబడిన ఖాళీలో చెరపటానికి వీలులేని బాల్ పాయింట్ కలంతో వెంటనే సంతకం చేయండి
- డెబిట్ / ATM కార్డుని బ్యాంకుకు తిరిగి ఇచ్చే సందర్భంలో, దానిని బ్యాంకు అధికారికే ఇస్తున్నారని ధృవీకరించుకోండి మరియు ఇవ్వడానికి ముందు దానిని కోయండి
- మీరు నెట్ ద్వారా బ్యాంకు లావాదేవీలు నిర్వహించడానికి వాడే సంకేతపదం తప్పనిసరిగా ఎనిమిది అక్షరాలు/అంకెల్ని కలిగి ఉండాలి. మీ సంకేత పదాలు/పిన్ క్లిష్టంగా ఉండి ఇతరులు ఊహించడానికి కష్టంగా ఉండాలి. మీ సంకేతపదాలలో చిన్న మరియు పెద్ద అక్షరాలు మరియు అంకెలు కలిసి ఉండేటట్టుగా ఉపయోగించండి.
- ఆకర్షణీయమైన సమాచారం కోసం మరియు ఈ మెయిల్‌లతో వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకునే పిషింగ్ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండండి. దుర్వినియోగాన్ని నివారించే కొన్ని మంచి అలవాట్లు దిగువ ఇవ్వబడ్డాయి –
    - ఈ మెయిల్‌లో ఇవ్వబడిన లింకులు దేనిపైనా క్లిక్ చేయకండి. బ్రౌజర్‌లో URLను మీరే టైపు చేయండి
    - అనుమానాస్పద ఈ మెయిల్‌ల గురించి, ఆ మెయిల్ పంపినవారితో ధ్రువీకరింపచేయండి
    - ఈ మెయిల్‌లలోని అటాచ్‌మెంట్‌లను తెరవకండి
    - మీ అన్ని ఖాతాలకు ఒకే సంకేతపదం ఉపయోగించకండి
    - మీ ఖాతా సమాచారం మరియు సంకేతపదాలను మీ కంప్యూటరులోని ఫైళ్లలో భద్రపర్చకండి

**సంపద నిర్వహణా సేవలు**

- యస్ బ్యాంకు మీ ఆర్థిక లక్ష్యాల సాధనకై సమర్థవంతమైన పరిష్కారాలను అందించడానికి పరిశోధనపై ఆధారపడిన విస్తృత శ్రేణి మదుపు ప్రాడక్టులను మరియు సేవలను అందజేస్తుంది
- **ఉచిత MF** ఆన్‌లైన్ సేవలు:
    - అవాంతరాలు లేని కాగిత రహిత మదుపు
    - ఎంపిక చేసుకున్న ప్రముఖ ఫండ్ హౌస్‌లకు చెందిన మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లలో లావాదేవీలు నిర్వహించడం
    - యాక్సెస్, ట్రాక్ & లావాదేవీలన్నీ మీరు బటన్ క్లిక్ తోనే చేసుకోవచ్చు, ఇది గొప్ప సౌకర్యం!
- థర్డ్ పార్టీ పోర్ట్‌ఫోలియో నిర్వహణ సేవలు (PMS), వగైరాలలో మదుపు చేయడానికై రెఫరల్ సేవల ద్వారా యస్ బ్యాంకు అవకాశాలను ప్రతిపాదిస్తుంది
- రక్షణ, పొదుపు & మదుపు, రిటైర్మెంట్ ప్లానింగ్ & పిల్లలకు ప్లాన్ వగైరాల స్థాయినుండి వినియోగదారుల వివిధ అవసరాల కోసం లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తుంది. ఈ ప్రాడక్టులు మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌భాగస్వామ్యంతో అందిందించబడతాయి
- ఆరోగ్య బీమా, మోటార్ బీమా, పర్యాటక బీమా, గృహ & ఆస్తి బీమా వగైరాలతో క్లయింట్‌ల వివిధ అవసరాలకోసం జనరల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్ అందిస్తుంది. ఈ ప్రాడక్టులు బజాజ్ ఏలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌తో భాగస్వామ్యంలో అందించబడతాయి

**మదుపు సేవలు**

- నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL)లో యస్ బ్యాంకు, మదుపు చేసే ఒక భాగస్వామి.
- ప్రవాస భారతీయులు పోర్టు ఫోలియో స్కీమ్ కింద ప్రాతినిధ్య హోల్డింగులకోసం విడి ఖాతాలను తెరవనవసరం లేదు
- డీమాట్ ఖాతాలు ప్రారంభించడానికి PAN కార్డు తప్పనిసరి
- డీమాట్ ఖాతాలో కనీస హోల్డింగులు ఉంచవలసిన అవసరం లేదు
- వ్యక్తిగతంగా ప్రారంభించిన ఖాతాలకు (అంటే ఒక్కరు/సంయుక్తంగా తెరచిన ఖాతాలు అదేవిధంగా ఒకే యజమాని గల సంస్థల ఖాతాలుకు మాత్రమే నామనిర్దేశన సౌకర్యం అందుబాటులో ఉంటుంది) అంటే ప్రాతినిధ్య హక్కులతో తెరిచిన ఖాతాలకు నామనిర్దేశన సౌకర్యం అందుబాటులో ఉండదు
- క్రమబద్ధీకరణ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ వివరాలను అందించడం లేదా మీరు నామినేషన్ సౌకర్యాన్ని పొందాలని అనుకోవడం లేదని స్పష్టంగా ప్రకటించడం వ్యక్తిగత ఖాతాలకు తప్పనిసరి

- 180 రోజుల పాటు  ఖాతా ద్వారా వినియోగదారు లావాదేవీలు జరపకపోతే అది నిద్రాణ ఖాతాగా గుర్తించబడుతుంది

**చిన్న వ్యాపారాల కోసం ఋణ పథకాలు**

- వ్యాపార వర్గాల మూలధనం, ఆస్తుల సేకరణ, మరియు వ్యాపార అవసరాల కోసం సెక్యూరిటీ లేని వ్యాపార ఋణాలను అందిస్తోంది
- యాజమాన్య, భాగస్వామ్య మరియు సన్నిహిత నియంత్రణ ఉన్న కంపెనీలకు మామూలు వివరాలతో కూడిన పత్రాలు మరియు ఇబ్బందిలేని అర్హత ఆధారంగా ఋణాలు అందుబాటులో ఉన్నాయి
- రూ.30 లక్షల వరకు ఇచ్చే అట్టి ఋణాల ప్రధాన లక్షణాలు ఏదైనా హామీ లేదా సెక్యూరిటీ అవసరం లేదు; ఋణం మంజూరు చేసే ప్రక్రియ 4-7 రోజులలో జరుగుతుంది; తిరిగి చెల్లించవలసిన కాలం 12-36 నెలలు; మీ ముంగిట్లోనే సేవలు

**CMS మరియు చెల్లింపు పరిష్కారాలు**

- వసూలు కోసం నూతన పరిష్కారాలు మరియు వ్యాపార అవసరాలకు ఎక్కువ ద్రవ్యత్వంతో కూడిన అనుగుణమైన చెల్లింపు, తగ్గించబడిన వాణిజ్య/పరిష్కార ఇబ్బందులు; వినియోగదారుల అవసరాలకనుగుణంగా మార్చబడిన MIS ద్వారా, నిర్వహించటానికి తేలికైన మరియు అత్యున్నతంగా సొమ్ము చూపటం
- స్థానిక వసూళ్ల కొరకై 1000 వ్యాపార కేంద్రాలలో స్వీకరింపదగిన నిర్వహణ సేవలను అందిస్తుంది మరియు మా సొంత శాఖ నెట్‌వర్క్ మరియు ప్రతినిధి బ్యాంక్ టై అప్‌ల ద్వారా 2800 కన్నా ఎక్కువముఖ్యమైన వ్యాపార కేంద్రాలలో బయటిప్రాంతాల చెక్కుల అప్‌కంట్రీ వసూళ్లను అందిస్తుంది
- స్వీకరింపదగిన నిర్వహణాసేవల విశిష్ట లక్షణాలు: ఇంటివద్దకువచ్చి వసూలు చేసుకోవటం, నిర్దిష్ట సేవా స్థాయి ఒప్పందం ప్రకారం గ్యారంటీ ఇవ్వబడిన జమలు, సమగ్రమైన కొరియర్/సమన్వయ కర్త అనుసంధానాలు; విస్తారమైన ప్రతినిధి బ్యాంక్ నెట్‌వర్క్; నేరుగా ఖాతాలో జమ చేసే సౌకర్యం/నిధుల కూర్పు,  ఖాతాదారులకు అనుకూలమైన నిర్వహణా సమాచార వ్యవస్థ , , ఆటో రీకన్;
- ధ్రువీకరణలు వున్న లేదా  లేని  క్లయింట్ ఖాతాలకు RTGS/NEFT/IMPS ప్రత్యక్ష జమలను, ఆటో రీకన్ కోసం API పరికరాలు: వగైరాలను సాధ్యపరుస్తూ ఎలక్ట్రానిక్ వసూళ్లను అందజేస్తుంది
- ఇతర సమగ్ర చెల్లింపు నిర్వహణా సేవలు -
    - ఎన్‌క్రిప్షన్‌తో జతచేయబడిన అధిక మొత్తం అప్‌లోడ్లతో కూడిన ఎలక్ట్రానిక్ చెల్లింపులు
    - విస్తృత స్థాయి గల RTGS, NEFT ఆన్‌స్క్రీన్ IMPS ఎనేబుల్ చేయబడిన ఆన్‌లైన్ కార్పొరేట్ చెల్లింపు మార్గాలు
    - RTGS - 15,000 ప్రాంతాలలో 90,000 + బ్యాంకు శాఖలు
    - NEFT - 15,000 ప్రాంతాలలో 90,000 + బ్యాంకు శాఖలు
    - రిమోట్ ఇంకా అధిక సంఖ్యలో DD ప్రింటింగు చెల్లింపుల నిర్వహణా సేవల విశిష్ట లక్షణాలు - వినియోగదారులకు అనుకూలమైన ఇ.ఆర్.పి. ఇంటిగ్రేషన్; భిన్న స్థాయిల్లో ఆధీకృత మాత్రిక : స్వయంచాలితంగా వచ్చే ఈ-మెయిల్‌ల సూచన: సమాచారం ఎన్‌క్రిప్ట్ చేయటం; కో-బ్రాండెడ్ చెక్ ప్రింటింగ్; మొదలైనవి
    - క్లయింట్ సైట్ చెక్కు ముద్రణ.

**మూలధన మార్కెట్లు & ఎస్క్రో ఖాతా సేవలు**

- కార్పొరేట్ వర్గాలు ఈక్విటీ మార్కెట్ నుండి వాటి మూలధనాన్ని పెంచుకునేందుకు, లావాదేవీ సామర్థ్యాన్ని పెంచేందుకు, మరియు వడ్డీ వారెంటు/డివిడెండ్ వారెంటుల పంపిణీని నిర్వహించేందుకు సదుపాయాలు అందిస్తోంది
- వడ్డీ/డివిడెండ్ చెల్లింపు సేవల విశిష్ట లక్షణాలు - సేవల స్థాయిల ఒప్పందాలలో ముందుగా అంగీకరించిన అన్ని ప్రాంతాలలోనూ దూర ప్రాంతపు వారెంట్ల స్వీకారం;
  చెల్లించబడిన/చెల్లించబడని వారెంట్ల స్థితిని గూర్చిన ప్రకటన; చెల్లింపు నిలిపివేసే సౌకర్యం; ఆన్‌లైన్ ద్వారా సామర్థ్యాన్ని ఉపయోగించే ప్రత్యేకమైన వేదిక, తక్షణ ఎం.ఐ.ఎస్; మొదలైనవి.
- యస్ బ్యాంకు సెబీతో రిజిస్టర్ చేయబడటాన్ని జారీ చేసే లైసెన్సు ఉన్న బ్యాంకరు. ఎస్క్రో సేకరణ బ్యాంకు సేవలు ఇంకా ప్రాథమిక పబ్లిక్ ఆఫర్‌లకు (IPO) సంబంధించి తిరిగి చెల్లించే బ్యాంకు సేవలు. కొనసాగింపు పబ్లిక్ ఆఫరింగు (FPO) మరియు హక్కుల జారీలను అందిస్తుంది. యస్ బ్యాంకు అన్ని నిర్వహణాత్మక శాఖలలో ASBA సేవలను విచారణ/డెబిట్ సబ్‌స్క్రిప్షన్ కోసం అందిస్తుంది

- ఎస్క్రో సేకరణ బ్యాంకు సేవలు మరియు తిరిగి చెల్లింపు బ్యాంకు సేవల విశిష్ట లక్షణాలు - IPO ప్రాసెసింగ్ కొరకు భారతదేశ వ్యాప్తంగా 143 కీలక వ్యాపార కేంద్రాల కవరేజ్ , నియతకాలిక సర్దుబాట్లు, అన్ని రకాల తిరిగి చెల్లింపుల కోసం ఆన్‌లైన్ మ్యాచింగ్; NEFT, RTGS మొదలైన వాటి ద్వారా వెబ్‌లో అధిక మొత్తాల తిరిగి చెల్లింపులను నిర్వహించే సామర్థ్యం
- యస్ బ్యాంకు క్రమబద్ధీకరణ మార్గదర్శకాల ప్రకారం డీలిస్టింగ్, ఓపెన్ ఆఫర్, బైబ్యాక్‌లు, షేర్ కొనుగోలు, ప్రాజెక్ట్ ఫైనాన్సింగ్, ట్రస్ట్ మరియు రిటెన్షన్ ఖాతాల & నోడల్ ఖాతా సేవలు వంటి విభిన్న అవసరాల కోసం ట్రాన్సాక్షన్ అడ్వయిజరీ సేవలను మరియు ఎస్క్రో మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందిస్తుంది
- సంబంధిత ఎక్స్ఛేంజీలకు చెందిన ట్రేడింగ్ సభ్యుల కోసం సెటిల్మెంట్ బ్యాంకింగ్/ క్లియరింగ్ బ్యాంక్ సేవలకై ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను కూడా బ్యాంకు పట్టికలో చేర్చుతుంది
- వాణిజ్య పత్రాల కోసం ఇష్యూయింగ్ మరియు పేయింగ్ ఏజెంట్ అవసరాలను కూడా యస్ బ్యాంకు అందిస్తుంది, ప్రభుత్వ సెక్యూరిటీల సెటిల్మెంట్ కోసం మరియు పోర్ట్‌ఫోలియో మదుపు పథకం లోని ఫారిన్ పోర్ట్‌ఫోలియో మదుపుదారు (FPIs)ల కోసం CSGL ఖాతా సేవలను అందజేస్తుంది

**విదేశీ మారకద్రవ్య సేవలు**

- ఎంపిక చేసిన శాఖలలో సమగ్రమైన దిగుమతి & ఎగుమతిల పరిష్కారాలతో కూడిన విదేశీ వాణిజ్యం మరియు వాణిజ్య ఆర్థిక సేవలు
  - ముందుగా జమ, నేరుగా జమ, దిగుమతుల వసూళ్లు
  - ఎగుమతుల వసూళ్లు, ఎగుమతులకు ముందుగా చెల్లింపులు, ఎగుమతులకై జమలు
  - లెటర్ ఆఫ్ క్రెడిట్‌లు, బ్యాంకు హామీ & సమర్థించే లెటర్ ఆఫ్ క్రెడిట్‌లు
  - ఇన్ వార్డ్ జమలు, అవుట్ వార్డ్ జమలు
  - దేశీయ వాణిజ్య ఉత్పత్తి
  - సలహాలు, మళ్లింపులు, ఎగుమతికి చెందిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌లను ధృవీకరించటం
  - దిగుమతుల ఆర్థిక వ్యవహారాలు
- యస్ బ్యాంకు అందించే ఇతర ఫోరెక్స్ సేవలు
  - FCY నగదు మదుపు, FCY ఖాతా మళ్లింపు (EEFC/RFC ఎ/సి)
  - బహుళ కరెన్సీ ట్రావెల్ కార్డు జారీ
- వివిధ కరెన్సీల కోసం SWIFT సంకేతాలను శాఖల నుండి పొందవచ్చు. వీటిని రికార్డు కోసం రాసుకుని జమల లావాదేవీలు చేసేటప్పుడు ఉపయోగించుకోవచ్చు
- ప్రపంచవ్యాప్తంగా, ఇంచుమించుగా అన్ని దేశాల ద్రవ్య విధానాలలో మా ప్రతినిధి బ్యాంకుల నెట్‌వర్క్ ఉంది

**ఫిర్యాదుల నివారణ**

దయచేసి మా వెబ్‌సైట్: www.yesbank.inలో అందుబాటులో ఉన్న సమస్యల పరిష్కార విధానాన్ని సంప్రదించండి